





# ఎంజీఎం ఆసుపత్రిలో 'వసూళ్ల' దందా..రోగుల ప్రాణాలతో చెలగాటం!

## వాచ్‌మెన్ నుంచి కంపౌండర్ వరకు అంతా మామూళ్లే..
## ఉచిత వైద్యం కేవలం కాగితాలకే పరిమితం!

విజేత,వరంగల్, ప్రతినిధి:

పేదవాడికి పెద్ద దిక్కుగా ఉండాల్సిన వరంగల్ మహాత్మా గాంధీ మెమోరియల్ (MGM) ఆసుపత్రి ప్రస్తుతం అక్రమ వసూళ్లకు అడ్డాగా మారింది. సర్కారు ఉచిత వైద్యం అందిస్తున్నామని గొప్పలు చెబుతున్నా, క్షేత్రస్థాయిలో మాత్రం రోగుల బంధువుల జేబులకు చిల్లులు పడుతున్నాయి. గేటు దగ్గర ఉండే వాచ్‌మెన్ నుంచి లోపల ఉండే కంపౌండర్ల వరకు ప్రతి అడుగులోనూ డబ్బులు అడుగుతున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

@ అడుగడుగునా దోపిడీ..

ఆసుపత్రిలో అడుగు పెట్టినప్పటి నుండి రోగిని డిశ్చార్జ్ చేసే వరకు ప్రతి పనికి ఒక రేటు ఫిక్స్ చేసినట్లు కనిపిస్తోంది.

@ స్ట్రెచర్ కావాలా రూ.50 నుంచి రూ.100 చెల్లించుకోవాల్సిందే.

@ బెడ్ కేటాయింపు వార్డులో బెడ్ దొరకాలన్నా సిబ్బందికి 'చేతులు' తడపక తప్పదు.

@ స్కానింగ్ సెంటర్ల వద్ద దందా ఎక్స్‌రే, స్కానింగ్ వంటి పరీక్షలకు సైతం టెక్నీషియన్లు, అటెండర్లు అదనపు వసూళ్లకు పాల్పడుతున్నారు. క్యూలైన్లో ఉన్నవారిని కాదని, డబ్బులు ఇచ్చిన వారికి ముందుగా స్కానింగ్ చేస్తున్నారనే ఫిర్యాదులు వస్తున్నాయి.

@ బహిరంగంగానే వసూళ్లు.. భయపడుతున్న బాధితులు

గర్భిణీలు, ప్రసవం జరిగిన వార్డుల్లో ఈ దోపిడీ మరీ ఘోరంగా ఉంది. మగ శిశువు పుడితే ఒక రేటు, ఆడ శిశువు పుడితే మరో రేటు అంటూ నర్సులు, ఆయా విభాగాల సిబ్బంది బలవంతంగా వసూలు చేస్తున్నారు. డబ్బులు ఇవ్వకపోతే రోగుల పట్ల దురుసుగా ప్రవర్తిస్తున్నారని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

@ పట్టించుకోని ఉన్నతాధికారులు?

ఆసుపత్రిలో ఇంత బహిరంగంగా దోపిడీ జరుగుతున్నా, ఉన్నతాధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఫిర్యాదు చేసినా "చూద్దాం.. చేద్దాం" అనే ధోరణి కనిపిస్తోంది తప్ప, అక్రమార్కులపై కఠిన చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు.

ఏంజీఏం ఆసుపత్రి వరంగల్



– ఒక బాధితుడి ఆవేదన

"మేము పేదవాళ్లం కాబట్టే ఇక్కడికి వస్తాం. కానీ ప్రతి చిన్న పనికి డబ్బులు అడగడం వల్ల అప్పులు చేయాల్సి వస్తోంది. అధికారులు వెంటనే స్పందించి ఈ దందాను అరికట్టాలి."

– తక్షణ చర్యలు అవసరం:


జిల్లా యంత్రాంగం మరియు వైద్యారోగ్య శాఖ వెంటనే ఎంజీఎం ఆసుపత్రిపై దృష్టి సారించాలి. సీసీటీవీ కెమెరాల నిఘాను పెంచి, అవినీతికి పాల్పడే సిబ్బందిని వెంటనే సస్పెండ్ చేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.




## ఘనంగా వాగ్దేవి డిగ్రీ, పీజీ కళాశాల వార్షికోత్సవం

విజేత,ఖిలా వరంగల్:

బొల్లికుంటలోని వాగ్దేవి ఇంజినీరింగ్ కళాశాల ప్రాంగణంలో వాగ్దేవి డిగ్రీ అండ్ పీజీ కళాశాల వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జనగాం నియోజకవర్గం ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి ఉత్సవాలను ప్రారంభించారు. అనంతరం పీహెచ్‌డీ పూర్తి చేసిన విద్యార్థులకు మెమొంటోలు అందజేసి సత్కరించారు.అలాగే ఎన్‌సీసీ, ఎన్ఎస్ఎస్, క్రీడా విభాగాల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. విద్యార్థులు విద్యతో పాటు క్రీడలు, సేవా కార్యక్రమాల్లో కూడా ముందుండాలని అతిథులు సూచించారు. విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు సభికులను ఆకట్టుకున్నాయి. నృత్యాలు, పాటలు, నాటికలతో విద్యార్థులు తమ ప్రతిభను ప్రదర్శించి సందడి చేశారు. కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## ఫంక్షన్ హాల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న టీపీసీసీ సభ్యులు డాక్టర్ లక్ష్మి నారాయణ నాయక్

విజేత,జనగామ:జనగామ పట్టణంలో నూతనంగా నిర్మించిన పీఎల్ జీ ఫంక్షన్ హాల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు డాక్టర్ లక్ష్మి నారాయణ నాయక్ పాల్గొని నిర్వాహకులు పోకల లింగయ్య జమున దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు.



## కార్మికులను సన్మానించిన సర్పంచ్

విజేత, వేలేరు : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక (99) రోజుల ప్రణాళికలో భాగంగా ఆదివారం వేలేరు మేజర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో సిబ్బందిని వేలేరు మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు బిల్లా యాదగిరి మరియు సర్పంచ్ సన్మాన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధిలో సిబ్బంది పాత్ర చాలా ముఖ్యమైనదని ఉదయం నుండి రాత్రి వరకు చెత్త సేకరణ ,డ్రైనేజీ శుభ్రత ,నీటి సరఫరా ,మరియు ఇతర పనులలో నిరంతరం శ్రమించే సిబ్బందిని ఈ సందర్భంగా సిబ్బందిని అభినందించి వారిని సన్మానించారు.ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ శ్రీకర్ , జిపి కార్యదర్శి రవికుమార్ , వార్డు సభ్యులు సంధ్య, సురేష్, సునీల్ , తదితరులు పాల్గొన్నారు.

### పేదల సొంత ఇంటి కల నెరవేర్చడం కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యం"

# ఇందిరమ్మ ఇళ్లు పేదవాడి ఆత్మగౌరవానికి ప్రతీకలు

## నూతన ఇందిరమ్మ ఇళ్ల గృహ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి

● విజేత,ఆత్మకూరు : పేదల సొంత ఇంటి కల నెరవేర్చడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యమని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు.ఆదివారం ఆత్మకూరు మండలం కటాక్షపూర్, హౌస్ బూజూర్గు గ్రామాలలో నూతన ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొని,రిబ్బన్ కట్ చేసి ప్రారంభోత్సవం చేసి,కుటుంబ సభ్యులకు స్వీట్లు తినిపించి శుభాకాంక్షలు తెలిపారు.





ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ళను ప్రారంభోత్సవం చేయడం ఎంతో సంతోషకరంగా ఉందని,పేదల కళ్ళలో ఆనందం నింపడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యం అని,ఇందిరమ్మ ఇండ్లు లేని గ్రామాలు లేవని అన్నారు..అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రాధాన్యత క్రమంలో దశలవారీగా ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామన్నారు.కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో అభివృద్ధి సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని, ప్రతి కుటుంబం ఆర్థికంగా ఎదిగాలనే సంకల్పంతో కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు

## ముప్పు లక్ష్మికి పదివేల ఆర్థిక సాయం అందించిన అల్లం స్వప్న బాలకిషోర్ రెడ్డి



విజేత,సంగెం : సంగెం మండలంలోని గవి చర్ల గ్రామానికి చెందిన ముప్పు లక్ష్మికి 65 సంవత్సరాలు ప్రమాదంలో జారి పడదంలో తీవ్రంగా వరంగల్ ఎం జి ఎం హాస్పిటల్ లో చికిత్స పొందుతూ ఆర్థిక సహాయం లేక వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులుమెట్టుపల్లి ఏలియా స్పందించి ఈ ప్రమాదంలో గాయపడిన లక్ష్మి కొరకు అల్లం స్వప్న బాలకిషోర్ రెడ్డి సంప్రదించగా అల్లం స్వప్న బాలకిషోర్ రెడ్డి ట్రస్టు ద్వారా పేదవారికి అండగా ఉంటానని మానవ దృక్పథంతో సంగెం మండలాన్ని నా మండలగా చూసుకుంటానని ముప్పు లక్ష్మి గాయపడిన విషయము తెలుసుకొని సంబంధించిన చూసిన వెంటనే అల్లం స్వప్న బాల కిషోర్ రెడ్డి స్పందించి తెలుసుకొని వారి యొక్క కుమారుడు ముప్పు నాగేష్ ఫోన్ నెంబర్ తీసుకొని వారి యొక్క బ్యాంక్ అకౌంటు కు పదివేల రూపాయలు ఫోన్ పే ద్వారా నేరుగా పంపించారు సంగెం మండలంతో సంబంధం లేకపోయినా వ్యక్తిగత పరిచయం లేకపోయినా కేవలం మానవత్వంతో వెంటనే సంప్రదించి సహాయము చేయడము అల్లం స్వప్న బాలకిషోర్ రెడ్డి సేవ భావానికి నిదర్శనము ఇలాంటి నాయకుడు సమాజానికి నిజమైన ఆదర్శం అల్లం స్వప్న బాలకిషోర్ రెడ్డిని సంగెం ప్రజలు పలువురు ప్రజా నాయకులు అభిమానులు అభినందించారు. ఇటువంటి ప్రజా సేవలను అల్లం స్వప్న బాలకిషోర్ రెడ్డి ట్రస్టు ద్వారా సంగెం మండల ప్రజలు కోరుకుంటున్నారు.



## పారిశుద్ధ్య కార్మికులను సన్మానించిన సర్పంచ్ పెద్ది కృష్ణమూర్తి గౌడ్

విజేత, దేవరుప్పుల: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా గ్రామంలో పారిశుద్ధ్య కార్మికులను ఘనంగా సన్మానించిన సర్పంచ్ పెద్ది కృష్ణమూర్తి గౌడ్.ఈ సందర్భంగా గ్రామంలోని పారిశుద్ధ్య కార్మికులకు రక్షణగా ఉపయోగపడే శానిటైజర్ కిట్స్,గ్లౌజ్లు,షూజులు,మాస్కులు, సబ్బులు,తదితర అవసరమైన వస్తువులను పంపిణీ చేసి వారి ఆరోగ్య దృష్ట్యా ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో పరీక్షలను చేయించారు.ఈ సందర్భంగా సర్పంచ్ కృష్ణమూర్తి మాట్లాడుతూ గ్రామ పరిశుభ్రతను కాపాడుతూ ప్రజలకు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించడంలో కీలక పాత్ర పోషిస్తున్న పారిశుద్ధ్యకార్మికుల సేవలను గుర్తిస్తూ ఈ కార్యక్రమాన్ని నిర్వహించమని, గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో పారిశుద్ధ్యకార్మికుల సేవలు మరువలేవని,ప్రతిరోజూ గ్రామంలో ఉన్న వీధులను పరిశుభ్రంగా ఉంచుతూ ప్రజల ఆరోగ్యాన్ని కాపాడుతూ సమాజసేవలో ప్రధాన పాత్ర పోషిస్తున్నారని,తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన- ప్రగతికి ప్రణాళిక కార్యక్రమాలు గ్రామాభివృద్ధికి దోహదపడుతున్నాయని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నర్రా కోమలత,ఎంపీవో వెంకటేష్,కార్యదర్శి మధుకర్,వార్డు సభ్యులు చిలుకూరి నర్సయ్య,గొడిశాల శ్రీనివాస్, మల్లయ్య,ఉపేంద్ర, సుమలత,కారోబార్ వెంకట్ రెడ్డి,పారిశుద్ధ్య కార్మికులు ఎల్లయ్య,ఐలయ్య, అశోక్,ప్రతాప్, నర్సింహులు, ఉప్పలయ్య, రమేష్,సోమయ్య,రమణ,లావణ్య,రేణుక,తదితరులు పాల్గొన్నారు.



## లక్ష మల్లెపూలతో ఉప్పలమ్మ తల్లికి పూలాభిషేకం





విజేత, జనగామ: జనగామ జిల్లా కేంద్రంలోని రైల్వే స్టేషన్ సమీపంలో ఉన్న శ్రీ ఉప్పలమ్మ తల్లి దేవాలయంలో అమ్మవారికి లక్ష మల్లెపూలతో ఘనంగా పూలాభిషేకం నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమంలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని భక్తిశ్రద్ధలతో అమ్మవారిని దర్శించుకున్నారు. పూజల అనంతరం మహిళలు కలిసి విష్ణు లలిత సహస్రనామాలను పారాయణం చేశారు.తదనంతరం అమ్మవారికి సమర్పించిన పూలు, పండ్లు మరియు నైవేద్యాన్ని భక్తులకు ప్రసాదంగా పంపిణీ చేశారు. మహిళలు అధిక సంఖ్యలో బోనం ఎత్తుకుని వచ్చి ఉప్పలమ్మ తల్లికి ప్రత్యేక పూజలు చేసి మొక్కలు చెల్లించుకున్నారు. ఆలయ అయ్యగారు పవన్ శర్మ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం భక్తి వాతావరణంలో నిర్వహించారు.

## ఇందిరమ్మ ఇల్లు,అంగన్ వాడి భవనం ప్రారంభోత్సవం




### పాల్గొన్న శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు|

విజేత, జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి: జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని గణపురం మండలంలోని మైలారం గ్రామంలో నిర్మించిన ఇందిరమ్మ ఇల్లు అంగన్‌వాడీ భవనం ప్రారంభోత్సవంలో భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణరావు ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు మెరుగైన నివాస సౌకర్యాలు, చిన్నారుల సంరక్షణ, పోషణ కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. అంగన్‌వాడీ భవనం ద్వారా గ్రామంలోని చిన్నారులు మరియు గర్భిణీ స్త్రీలకు మెరుగైన సేవలు అందుతాయని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఈఈ వెంకటేశ్వర్లు, గ్రామ సర్పంచ్ భూక్య సమ్మయ్య, మాజీ జెడ్పీటీసీ ముత్యాల రాజయ్య,స్థానిక నాయకులు పాల్గొన్నారు. గ్రామ ప్రజలు కూడా పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## భద్రాద్రి రామయ్యకు గోటి తలంబ్రాలు అందించిన శ్రీ రామదాసు భక్త మండలి





విజేత,గణపురం: గణపురం మండలం ఆదివారం పాప విమోచన ఏకాదశి పర్వదినాన భద్రాచల సీతా రామచంద్రస్వామి దేవాలయంలో శ్రీ రామదాసు భక్త మండలి చెల్పూర్ వారు అత్యంత భక్తిశ్రద్ధలతో సేంద్రియ పద్ధతిలో పండించి గోటితో ఒలిపించిన రెండు క్వింటాల 10 కేజీల తలంబ్రాలను శ్రీ రాముల వారి కళ్యాణం లో వినియోగించుటకు వేద బ్రాహ్మణులచే పూజలు జరిపించి ఆలయ ఈవో కి అందించడం జరిగింది. అలాగే భద్రాచలంలో జరిగే నిత్య అన్న ప్రసాద వితరణకు భక్తుల నుండి సేకరించిన సుమారు 14 క్వింటాళ్ల బియ్యాన్ని తానీషా భవనంలో అందించడం జరిగింది. ఈవో మాట్లాడుతూ రామదాసు భక్తి మండలి వారు ఈ కార్యక్రమం గత పది సంవత్సరాల నుండి ఎంతో భక్తిశ్రద్ధలతో చేస్తున్నారని ఆనాడు ఆ రామదాసు చూపిన బాటలో నడుస్తూ రామదాసు భక్తి మండలి వారు హిందూ సంప్రదాయాన్ని కాపాడుతున్నారని కొనియాడారు.కార్యక్రమంలో వేద పండితులు ఆలయ అధికారులు రామదాసు భక్త మండలి కోటి కోటి తలంబ్రాలు దీక్ష సభ్యులు సుమారు 400 మంది మహిళ భక్తులు పాల్గొన్నారు.



## యువ వైద్యుడు మృతి

విజేత, నర్సంపేట: వరంగల్ జిల్లా స్పెషాలిటీ ఆసుపత్రి నిర్వహిస్తూ ప్రజలకు నర్సంపేట పట్టణంలో యువ వైద్యుడు వైద్య సేవలు అందిస్తున్న ఆయన డాక్టర్ శశిధర్ రెడ్డి ఆదివారం అకస్మాత్తుగా మృతి చెందడంతో అనుమానాస్పద స్థితిలో మృతి చెందడం స్థానికులు, ఆసుపత్రి సిబ్బంది తీవ్ర కలకలం రేపింది. పట్టణంలో మల్టీ దిగ్భ్రాంతికి గురయ్యారు.

# పారిశుద్ధ్య కార్మికులను సన్మానించిన సర్పంచ్ దారావత్ రాజమణి రాజు నాయక్





విజేత, నర్మెట్ట: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా గ్రామంలో పారిశుద్ధ్య కార్మికులను ఘనంగా సన్మానించడం జరిగింది. అనంతరం హెల్త్ చెకప్ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామ పరిశుభ్రతను కాపాడుతూ ప్రజలకు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించడంలో కీలక పాత్ర పోషిస్తున్న పారిశుద్ధ్యకార్మికుల సేవలను గుర్తిస్తూ ఈ కార్యక్రమాన్ని నిర్వహించమని,గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో పారిశుద్ధ్యకార్మికుల సేవలు మరువలేవని,ప్రతిరోజూ గ్రామంలో ఉన్న వీధులను పరిశుభ్రంగా ఉంచుతూ ప్రజల ఆరోగ్యాన్ని కాపాడుతూ సమాజసేవలో ప్రధాన పాత్ర పోషిస్తున్నారని,తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన- ప్రగతికి ప్రణాళిక కార్యక్రమాలు గ్రామాభివృద్ధికి దోహదపడుతున్నాయని అన్నారు.

ఈ కార్యక్రమంలో గ్రామ వార్డు సభ్యులు ఇట్టబోయిన శ్రీనివాస్, బానోత్ మంజుల బలరాం, బానోతు రవి సరిత,బానోత్ కుమార్, బానోత్ రవి సరిత, ఏఎన్ఎం విజయ, ఆశా వర్కర్ ప్రేమలత , గ్రామస్తులు మరియు గ్రామ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకలో పాల్గొన్న బస్వారాజుపల్లి సర్పంచ్



| విజేత ,గణపురం:

గణపురం మండలం బస్వారాజుపల్లి గ్రామానికి చెందిన సైండ్ల రవి సుజాత దంపతుల కుమార్తె శ్రావ్య(కావ్య)- కార్తీక్ దంపతులను బస్వారాజుపల్లి గ్రామ పంచాయతీ సర్పంచ్ చింతకుంట్ల సునీత శ్రీనివాస్ ఆదివారం ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మున్నూరుకాపు సంఘము మండల అధ్యక్షులు పుప్పాల దీపక్ పటేల్, మాజీ సర్పంచ్ గండు శ్రీలత రమేష్ ,మాజీ ఎంపిటిసి జంగిలి భవిత సుధాకర్, గ్రామ కమిటీ అధ్యక్షుడు కట్ల మల్లయ్య 108 జిల్లా అధ్యక్షులు సింగం రాజేందర్ ,సైండ్ల తిరుపతి, సింగం సంపత్ ,గాజ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## జి.పి. సిబ్బందికి ఆరోగ్య పరీక్షలు







విజేత,తరిగొప్పుల : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజులలో భాగంగా నేడు పదవరోజు కార్యక్రమం సందర్భంగా గ్రామ సర్పంచ్ దండెం శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఆదివారం రోజున గ్రామపంచాయతీ సిబ్బందికి ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, ప్రొటెక్షన్ కిట్లు ను అందించారు .ఆరోగ్య ఉపకేంద్రం డాక్టర్ దేవేందర్ బాబు బృందంతో (ఏఎన్ఎం-2, ఆశ వర్కర్స్) కలిసి స్వరూప, రాకేష్ ,రామ్ చందర్, రాజు ,శాంతమ్మ లకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి విమల,గ్రామ వార్డ్ మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన సర్పంచ్ పెద్ది కృష్ణమూర్తి గౌడ్

విజేత, దేవరుప్పుల: |

ధర్మపురం గ్రామానికి చెందిన కన్నెబోయిన ఐలమ్మ - గంగయ్య యాదవ్ కుమార్తె కళ్యాణి - గోపికృష్ణ ల వివాహం దేవరుప్పుల మండల కేంద్రంలోని ఏం ఎన్ ఆర్ గార్డెన్స్ లో జరుగగా ఆ వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపిన దేవరుప్పుల గ్రామ సర్పంచ్ పెద్ది కృష్ణమూర్తి గౌడ్ వారి వెంట వార్డు సభ్యులు గొడిశాల శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు. చింత ఐలయ్య, కన్నెబోయిన రవి, బొబ్బలి సమ్మయ్య,రుద్రోజు చారి, మాసంపల్లి మహేందర్, సుడిగేల అంజయ్య, మూఢ శంకర్, నిమ్మ, బూడిద వెంకన్న,కడవెండి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెన్నూరి రాంబాబు, కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు. సుడిగేల నరేష్, కారుపోతుల యాకస్వామి, ఆకుల సంతోష్, పత్తేపురపు శేఖర్, తోటకూరి మహేష్, కారుపోతుల సురేష్, లోడంగి రాజు, బొబ్బలి గణేష్,తదితరులు పాల్గొన్నారు



Printed, published and owned by DR.B.ANIL KUMAR,@ 407 THARNAKA, HYDERABAD, Telangana state published at DAIWIK PUBLICATION Pvt.ltd.printed at SNEHITHA PRINTERS H-NO :2-6 , warangal dist.tg state. EDITOR DR.B.ANIL KUMAR,RNI NO TELTEL/2021/81979,Cell 7702866885,vijethatelugudaily@gmail.com